అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 09 నవంబర్ 2025 పేజీలు : 04



# ప్రజలకు మంచి చేసిన కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లండి

- పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు
- వైసిపి అసత్య ప్రచారాలను తిప్పకొట్టండి
- కళ్యాణదుర్గం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్



కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న మంత్రి నారా లోకేష్



కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం అక్టోబర్ 8 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలకు మంచి చేసిన ప్రభుత్వ పనితీరును వివరించాలని, ప్రజలతో మమేకం కావాలని పార్టీ కేడర్ క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజలను కలవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి

మిగతా 3లో...

# బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ కార్యరూపం దాల్చేలా చొరవ చూపండి

- మంత్రి నారాలోకేష్ బాబుకు వాల్మీకి ప్రజాప్రతినిధుల విన్నపం



పుట్టపర్తిలో మంత్రి నారా లోకేష్ బాబును కలసి వినతి పత్రం సమర్పిస్తున్న విప్ ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, హిందూపురం ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తదితరులు

**అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో**

వెనకబడ్డ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ వేగవంతమయ్యేలా చూడాలని మంత్రి నారా లోకేష్ బాబుకు వాల్మీకి ప్రజాప్రతినిధులు విన్నవించారు. ఈ మేరకు పుట్టపర్తిలో శనివారం ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంలు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు

మిగతా 3లో...

# ఉమ్మడి అనంతపురం జిల్లా రుణం తీర్చుకోలేనిది

- ఆర్డిటి సంస్థకు అనుమతులు సాధించడమే కాదు,ప్రోత్సహిస్తాం.
- రాష్ట్ర పండుగగా శ్రీ భక్త కనకదాసు జయంతోత్సవం
- 9 అడుగుల కాంస్య కనకదాసు విగ్రహం ఆవిష్కరణ,
- కురుబలను అన్ని రంగాలలో ప్రోత్సహించాం



శ్రీ భక్త కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న నారా లోకేష్ బాబు





సభలో ప్రసంగిస్తున్న రాష్ట్ర బీసీ శాఖ మంత్రి సవితమ్మ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు



బహిరంగ సభకు విశేషంగా తరలివచ్చిన జనం

**కళ్యాణదుర్గం అక్టోబర్ 8 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉన్న అనంతపురం ఉమ్మడి జిల్లాలో ప్రజలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి అన్న నందమూరి తారక రామారావును, పిల్లనిచ్చిన మామ మన అందరి బాలయ్యను మూడుసార్లు, మరో మామ నందమూరి హరికృష్ణ ను ఒకసారి గెలిపించి రాష్ట్ర శాసనసభకు పంపిన గొప్ప ప్రజలున్న జిల్లాగా అనంతపురం ఉమ్మడి జిల్లా నిలుస్తోందని జిల్లా ప్రజల రుణం తీర్చుకోలేనిదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కూటమి ప్రభుత్వ రాష్ట్ర విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పేర్కొన్నారు. కళ్యాణదుర్గంలో శనివారం శ్రీ భక్త కనకదాసు రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న జయంత్రోత్సవాలు, విగ్రహావిష్కరణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాసు విగ్రహాన్ని అట్టహాసంగా ఆవిష్కరించడంతోపాటు కనకదాసు సర్కిల్ గా నామకరణం చేశారు. అనంతరం ప్రజల ఉద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ భక్త కనకదాసు సామాజిక తత్వవేత్తని, ఆయన స్పూర్తిని కొనియాడారు. శ్రీ భక్త కనకదాసు వారసులైన కురుబలను తెలుగుదేశం పార్టీల రాజకీయంగా అన్ని స్థాయిలలో పదవులు ఇచ్చి ప్రోత్సహించిందని ఆర్థిక పథకాలు కూడా అందించి కురుబల జీవితాలను చక్కదిద్దిందని అన్నారు. కురువలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్థికపరమైన పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గొర్రెలకు బీమా పథకాలు అమలు చేస్తామన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే బీటీపీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది మేమే పూర్తి చేసేది కూడా పూర్తి చేసేది కూడా మనమే కళ్యాణదుర్గం నియోజకవర్గం బి టి పి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా 114 చెరువులకు సాగునీరు అందించే పథకానికి శంకుస్థాపన చేసింది తెలుగుదేశమేనని, ఆ ప్రాజెక్టును పూర్తి చేసేది కూడా మనమేనని హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు బిటిపి ప్రాజెక్ట పట్ల ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు ఎంతో కృషి చేస్తున్నారని సొంత డబ్బులు కూడా వ్యయం చేసి ప్రజాసంక్షేమం కోసం పనిచేస్తున్నారని అన్నారు. ఆర్డిటికీ అనుమతులు సాధిస్తాం కరువు జిల్లాలో సేవా కార్యక్రమాలను ప్రోత్సహిస్తాం వెనుకబడిన అనంతపురం జిల్లాలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆర్ డి టి సంస్థకు ఎస్ సి ఆర్ ఏ రెన్యువల్ కోసం ఫైళ్ళని తానే తీసుకొని ఢిల్లీకి వెళ్లి మంజూరు చేయించేందుకు

మిగతా 3లో...

# వైసిపి అసాంఘిక చర్యలపై తాట తీస్తాం

అరాచకాలను అడ్డుకుంటే పోలీసులను గుండాలు అంటారా..? వైసీపీపై పట్టాభి ఫైర్



మీడియాతో మాట్లాడుతున్న పట్టాభి

**హిందూపురం నవంబర్ 8 ప్రభాతవార్త**

ఎంతో కష్టపడి ఆంధ్రప్రదేశ్ లో 10 లక్షల కోట్లతో పరిశ్రమల అభివృద్ధి చేసేందుకు ప్రయత్నాలు జరుగుతుండగా వైసిపి గంజాయి బ్యాచ్ అసంఘిక కార్యకలాపాలకు పాల్పడు తోందని, ఇలాంటి వారి తాట తీస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కొమ్మినేని పట్టాభి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. మీ అరాచకాలను అడ్డుకుంటే పోలీసులను గుండాలు అని ఆరోపిస్తారా అంటూ మండిపడ్డారు. వైసీపీ నాయకులు గంజాయి, డ్రగ్స్, సారాయి, నకిలి మద్యం అమ్మకాలతో ఏపీలో అరాచకం చేయాలని ప్రయత్నిస్తున్నారన్నారు. 2019 నుంచి 24 వరకు పోలీసులు ఈ అరాచకాలను అడ్డుకోలేదని అయితే తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉక్కుపాదంతో అణిచి వేస్తోందన్నారు. జగన్, విడతల రజని తమ ప్రభుత్వంపై ఆరోపణలు చేయడాన్ని ఆయన ఖండించారు. అక్రమార్కుల భరతం పట్టాలని పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని ఆయన స్పష్టం చేశారు.

# సమాజాన్ని జాగృతం చేసిన మహనీయుడు భక్త కనకదాసు

**జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



కనకదాసు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్, జెసి ఇతర శాఖల అధికారులు

**పుట్టపర్తి (కలెక్టరేట్), నవంబర్ 8, ప్రభాతవార్త**

తన కీర్తనలతో సమాజాన్ని జాగృతం చేసి, ఉత్తమ సమాజ నిర్మాణం కోసం పాటుపడ్డ మహనీయుడు భక్త కనకదాసు అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. జిల్లా వెనుకబడిన సంక్షేమ తరగతుల శాఖ ఆధ్వర్యంలో భక్త కనకదాసు జయంతిని శనివారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కార్యక్రమంలో భక్త కనకదాసు చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి, భక్తిశ్రద్ధలతో కలెక్టరు, జేసి, డిఆర్ఓ, బీసీ సంక్షేమ శాఖ అధికారి, బీసీ సంఘాల నాయకులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ భక్త కనకదాసు జీవితం, ఆయన బోధనలు, సామాజిక స్ఫూర్తిపై పలువురు ప్రసంగించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ, భక్త కనకదాసు కేవలం భక్తుడు మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం, సత్సంగత, సేవ అనే విలువలను ఆచరణలో చూపిన మహనీయుడనీ, ఆయన జీవితం మన అందరికీ మార్గదర్శకం కావాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ మాట్లాడుతూ, భక్త కనకదాసు సంగీతం, సాహిత్యంలోని ఆధ్యాత్మికత మనసును మేల్కొలుపుతుందనీ, ఆయన జీవితం ధైర్యం, భక్తి, సేవకు చిహ్నం అన్నారు. ఈ తరహా మహనీయుల జయంతులు మన సమాజంలో సద్విలువలను ప్రోత్సహించే అవకాశాలు అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనంద్ కుమార్, మహేష్ జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి రాజేంద్ర, ఆర్డీవో కరుణ సాగర్ రెడ్డి, జిల్లా షెడ్యూల్ కులాల అధికారి మోహన్ రామ్, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ అధికారి నరసింహ, కురువ సంఘం నాయకులు రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షులు చెన్నప్ప, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ లు వ లిపి శ్రీనివాసులు , శ్రీదేవి వాల్మీకి సాధికారత కమిటీ జిల్లా అధ్యక్షులు బోయ రామాంజనేయులు ,కేశాని మల్లికార్జున, రమేష్ బీసీ సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధనార్జనే ధ్యేయంగా కూటమి నేతలు

- పిపిపి విధానంతో పేద విద్యార్థులకు మెడికల్ సీట్లు భారం
- 12న జరిగే ర్యాలీని జయప్రదం చేయండి
- వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి



పోస్టర్‌ను రిలీజ్ చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు ధనార్జనే ధ్యేయంగా పని చేస్తూ ప్రజా సమస్యలను పూర్తిగా గాలికి వదిలేశారని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రాల్లో జరిగే నిరసన ర్యాలీకి సంబంధించిన పోస్టర్‌ను శనివారం విడుదల చేశారు. వైసిపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఇతర నేతలతో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు మెరుగైన వైద్య సేవలతోపాటు పేద విద్యార్థులకు మెడికల్ సీట్లను చేరువచేయాలన్న సంకల్పంతో వైసిపి హయాంలో 17 మెడికల్ కళాశాలల నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి శ్రీ కారం చుట్టారన్నారు. వైసిపి హయాంలోనే కళాశాలలను పూర్తి చేసి ఐదు కళాశాలల్లో తరగతులు కూడా ప్రారంభించా రన్నారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలలు 30-70 శాతం వరకు పూర్తి అయ్యాయన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.5వేల కోట్లు ఖర్చు చేస్తే అన్ని ప్రభుత్వ కళాశాలలు అందుబాటులోకి వచ్చే అవకాకశం ఉన్నా పిపిపి విధానాన్ని తీసుకొచ్చి తన బినామీలకు కట్టబెట్టేందుకు సిఎం చంద్రబాబునాయుడు ప్రయత్నిస్తున్నారన్నారు. పిపిపి విధానం ప్రవేశ పెడితే పేదలకు వైద్య సేవలు అందకపోవడమే కాక దూరమయ్యే పేద విద్యార్థులకు వైద్య విద్య భారమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. పిపిపి విధానంపై వైఎస్ఆర్‌సిపి దశల వారి ఆందోళనలు చేపడుతోందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 12న నియోజకవర్గ కేంద్రాలలో నిరసన ర్యాలీలు చేపట్టడం జరుగుతోందన్నారు. అనంతపురం నగరంలో జిల్లా పరిషత్ నుంచి ఆర్డిఓ కార్యాలయం ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలు ప్రవేటీకరణ దుర్మార్గమైన చర్య

- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్



కార్యకర్తల సమావేశంలో మాట్లడుతున్న డాక్టర్ సాకే శైలజనాథ్



కనకదాస చిత్రపటానికి వేసి నివాళలు అర్పిస్తున్న వైసిపి నాయకులు

**బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో చంద్రబాబునాయుడు మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణ చేస్తామని చెప్పడం చాలా దుర్మార్గమైన చర్య అని శింగనమనియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త,మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్ పేర్కొన్నారు.శనివారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముందుగా శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళలు అర్పించారు.అనంతరం మాజీ మంత్రి శైలజనాథ్ మాట్లడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మెడికల్ కళాశాలలను తీసుకరావడానికి ఎంతో కృషిచేశారు.ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మెడికల్ కళాశాలలను అభివృద్ధి చేసేది పోయి వాటిని ప్రవేటీకరణ చేస్తామని కుట్రలు చేయడం హేయమైన చర్య అన్నారు.వాటిని ప్రవేటీకరణ చేస్తే పేదలకు వైద్యసేవలు దూరం అవడంతోపాటు పేద విద్యార్థులు మెడికల్ చదవాలంటే భారంగా మారుతుందన్నారు.శింగనమల నియోజకవర్గం లో గ్రామ స్థాయిలో వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు.పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 12న శింగనమల నియోజకవర్గం కేంద్రంలో భారీ ర్యాలీ చేపడుతామని ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటీసీ నీలం భాస్కర్,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సర్పంచు పార్వతి,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ముసలన్న,నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు అంజి,బుక్కరాయసముద్రం మండల బీసీ సెల్ అధ్యక్షులు చెరుకూరి ఆదినారాయణ,బుల్లే రాజా,అన్నేరి ఆదినారాయణరెడ్డి, శేషానందరెడ్డి, అంకే నరేష్,సురేష్,సద్దా రమేష్,కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, రోటరీపురం నాగరాజు,వడ్డెసత్తి,పవన్‌సాయి తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 50వేల టన్నుల చెత్తను రెండు నెలల్లో క్లియర్ చేస్తాం

- పురానికి 40 ఎలక్ట్రికల్ వాహనాలు - స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి



కంపోస్ట్ యార్డ్ పరిశీలిస్తున్న దృశ్యం

**హిందూపురం నవంబర్ 8 ప్రభాతవార్త**

హిందూపురం పురపాలక సంఘం నిర్వహణలోని మోతుకుపల్లి వద్ద దశాబ్దాలుగా పేరుకుపోయిన దాదాపు 50 టన్నుల చెత్తను రెండు నెలల లోపు స్క్రీనింగ్ చేసి క్లియర్ చేస్తామని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మినేని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ఆయన ఇక్కడికి వచ్చారు. ఎమ్మెల్యే కార్యదర్శులు శ్రీనివాసరావు, వీరయ్య, మున్సిపల్ చైర్మన్ రమేష్, కమిషనర్ మల్లికార్జున తో కలిసి ఆయన డంపింగ్ యార్డ్ లో పర్యటించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చాంబర్‌లో పట్టణం, లేపాక్షి, చిలమత్తూరు, హిందూపురం రూరల్ మండలాల ఇంజనీర్లతో స్వచ్ఛ ఆంధ్ర అంశంపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. తదుపరి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో హిందూపురానికి ప్రత్యేక స్థానం ఉందని, టిడిపి కంచుకోట అన్నారు. అన్న ఎన్టీఆర్, హరికృష్ణ, బాలకృష్ణ ఈ ప్రాంతం నుంచి ప్రాతినిత్యం వహించడం హర్షణీయమన్నారు. తాను బాలయ్య అభిమానినని, సినిమా రిలీజ్ రోజే వెళ్లి చూస్తాను అన్నారు. హిందూపురం మున్సిపాలిటీ అంశంపై మాట్లాడుతూ కంపోస్ట్ యార్డులో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు నాలుగున్నర కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామని అవసరమైతే మరో రెండు కోట్లు ఖర్చు చేస్తామన్నారు. చెత్త పూర్తిగా తొలగించాక ఏడున్నర ఎకరాల ఈ ప్రదేశంలో ఎన్టీఆర్ పార్కును మోడల్ గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామన్నారు. హిందూపురం నియోజకవర్గంలోని 38 పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి పంచాయతీలో రోజు చెత్తను సేకరించే చర్యలు తీసుకుంటామని నెలకు 20 వేల రూపాయలు పంచాయతీ భరించాల్సి ఉంటుందన్నారు. ఎలక్ట్రికల్ వాహనాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా ప్రైవేట్ నిర్వహణలో ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గానికి 40 ఎలక్ట్రికల్ చెత్త సేకరణ వాహనాలను అందించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా తోపుడుబండ్లు, మూడు చక్రాల బండ్లను సరిపడా ఇస్తామని చెప్పారు. గత వైసిపి ప్రభుత్వం చెత్త పై పన్నువేసి చెత్త పాలన అందించిందని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంగేష్, చంద్రమోహన్ యాదవ్, ప్రెస్ వెంకటేష్, వైయస్ పవన్ కుమార్, కార్పొరేషన్ డైరెక్టర్లు పర్వీన్, మంజునాథ్, భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు

## పోలేపల్లిలో ఘనంగా కనకదాస జయంతి వేడుకలు

బ్రహ్మసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త




కనకదాస జయంతి జరుపుకుంటున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం పోలేపల్లి గ్రామంలో వైసీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ అధ్యక్షత న భక్త కనకదాసు జయంతిని ఘనంగా నిర్వహించారు. కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన చేసిన సేవలను కొనియాడుతూ. జై కనక జై కురుబ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి తలపెట్టిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పై కోటి సంతకాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మసముద్రం మండలం కన్వీనర్ పాల బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ శెట్టి గారి మంజునాథ్, స్థానిక ఎంపిటిసి నగేష్, మాజీ సర్పంచ్ అండ్ ఎంపీటీసీ సీనియర్ నాయకులు కె.లోకేష్ వైస్ సర్పంచ్ సన్న నీలప్ప, డాక్టర్లవింగ్ అధ్యక్షులు వసంతకుమార్, మాజీ విద్యార్థి విభాగం అధ్యక్షులు మహాత్మ రెడ్డి, వైస్ కన్వీనర్ కొండాపురం రాము,మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు వైఎస్ఆర్ శరణప్ప, ఐ టీ వింగ్ అధ్యక్షులు ఉమేష్, వైసిపి నాయకులు నాగేంద్రప్ప, శివమూర్తి, అన్నదాత లింగన్న, రమేష్ , శివలింగ ఐసి లింగన్న, అయినల్లి తిప్పేస్వామి, తలారి జయరాం, మరియు కురుబ కుల బాంధవులు,వైసిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీ కనకధాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## వామ్మో ఆవులంటేనే భయం భయం పట్టించుకోని సంరక్షకులు

కనేకల్లు నవంబర్ 08 ప్రభాతవార్త



మాట్లాడుతున్న విహెచ్పి నాయకులు

కనేకల్ పట్టణం లో గల ఆవుల యజమానులు తమ ఆవులను ఇంటి వద్దనే ఉంచుకోవాలని అలా చేతికాని పక్షంలో విశ్వహిం దూ పరిషత్తు గోశాలకు తరలిస్తామని సూచించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు రవి మాట్లాడుతూ భారత దేశంలో ఆవులకు (గోవులకు) ప్రత్యేకించి హిందూ సనాతన ధర్మంలో సకల దేవతలు కొలువైన ప్రత్యక్ష దైవంగా భావిస్తూ ఉన్నాము, అయితే మన కనేకల్ పట్టణము నందు ముఖ్య రహదారుల్లో, రోడ్లకు అడ్డంగా మరియు చిరు వ్యాపారుల దుకాణాలపైకి ఆహారం కోసం వెళుతూ ఉన్నాయి. మరియు ద్విచక్ర వాహనాలలో ఏమైనా ఆహార పదార్థాలు ఉంటే వాటికోసం ఆహార పదార్థాలను మరియు వాహనాలను కొద్దివరకు ధ్వంసం చేస్తూ ఉన్నవి మరియు గోవులు ఈ యొక్క రోడ్ల పైన ఎప్పుడైనా పోట్లాడినప్పుడు తోపులాటలో చిన్నపిల్లలు మరియు వయోవృద్ధులు గాయపడిన సంఘటన కూడా ఉన్నవి, ఇక్కడ తిండికోసం రోడ్లలో ఉండు చెత్త చెదారంకవర్లు ప్లాస్టిక్ పేపర్లవంటివి కూడా తింటూ గోవులు కూడా అనారోగ్య పాలు అవుతు న్నాయి. కావున గోవుల యొక్క యజమానులు తమ గోవులను తమ ఇంటి వద్ద సంరక్షించుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఒకవేళ ఎవరైనా గోవుల యొక్క యజమానులు వారి గోవులను సంరక్షించుటకు స్తోమత లేకపోతే విశ్వహిందూ పరిషత్ వారికి తెలియజేస్తే వారు సదిరి గోవులను గోశాలలకు తరలించామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో విహెచ్పి అధ్యక్షుల రవి నాగరాజు మణికంఠ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూలచెర్లలో రాతి దూలం లాగుడు పోటీలు

కనేకల్లు నవంబర్ 08 ప్రభాతవార్త



విజేతలకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

మండల పరిధి లోని పూలచెర్ల గ్రామంలో గజ గౌరీ ఉత్సవాల్లో భాగంగా శనివారము రాతిదూలం పోటీలు నిర్వహించగా. 5058 అడుగులు దూరం లాగి మొదటి బహుమతి 20 వేలు జొన్నగిరి అద్దంకి మస్తాన్ యాదవ్ ఎద్దులు నగేష్ రెడ్డి, విజయకుమార్ చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నారు. అలాగే రెండవ బహుమతి 4925 అడుగులు దూరం లాగి రెండవ బహుమతి 15,వేలు గురుస్వామి గోవిందవాడ ఎద్దులు. పూలచెర్ల గ్రామ ప్రజల చేతుల మీదుగా అందుకున్నారు. 4500 అడుగులు సమాన దూరం లాగి మాదవరాజు నాయుడు పులికొండ మరియు లింగదల్ ఎర్రిస్వామి ఎద్దులు బహుమతి 7,500 రూపాయలు వెంకటరెడ్డి, బషీర్ చేతుల మీదుగా అందుకున్నారు. 4459 అడుగులు దూరం లాగి ఐదవ బహుమతి 3వేలు పెద్ద కౌకుంట్ల గాలి శీనప్ప ఎద్దులు. భీష్మ యువత చేతుల మీదుగా అందుకున్నారు, ఈ లాగుడు పోటీలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కనేకల్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు వారికి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

## వైకాపా ఎన్ఆర్ఐ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గుత్తి నేతలు

గుత్తి, నవంబర్ 8 ప్రభాతవార్త



వైకాపా ఎన్ఆర్ఐ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన దృశ్యం

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఆలూరు సాంబ శివారెడ్డిని శనివారం వైకాపా పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి సివి రంగారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని ఆయన వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాశం రంగస్వామి, అమర్నాథ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కనక పీఠం ఏర్పాటుకు భూమి కేటాయించాలి

గుంతకల్లు, నవంబర్ 8 ప్రభాతవార్త



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కురుబ సంఘం నాయకులు

తిరుమల కొండపై కనక పీఠం ఏర్పాటుకు 5ఎకరాల భూమి కేటాయించాలని కురుబ సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్, భవాని మల్లికార్జునలు ప్రభుత్వాన్ని కోరారు. ఏపి, తెలంగాణ, కర్ణాటక కురుబలు పీఠాన్ని ఏర్పాటు చేసుకుంటామన్నారు. శనివారం పట్టణంలోని బీరప్ప స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీభక్త కనకదాసు 538వ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణయించడం హర్షినీయమన్నారు. దేవాలయాల్లో పనిచేసే పూజారులకు 7 వేల రూపాయల గౌరవ వేతనం, దూప దీప నైవేద్యాలకు 3 వేలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో కనకదాసు కళ్యాణ మండపానికి ప్రభుత్వం భూమి కేటాయించి నిధులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. జిల్లాకు చెందిన వ్యక్తికి తిరుమల తిరుపతి ట్రస్ట్ బోర్డు సభ్యునిగా అవకాశం ఇవ్వాలన్నారు. ఈనెల 16న ఉదయం 9 గంటలకు పాత గుంతకల్లులోని కనకదాసు విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఉసిరి చెట్టు వద్ద ఏర్పాటు చేసే కార్తీక వన భోజనాలకు కురుబలు పెద్దసంఖ్యలో రావాలని కోరారు. అనంతరం వారు కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జెడ్పిటిసి కదిరప్ప, ట్రెజరర్ పూజారి లింగన్న, నాయకులు పూజారి బసన్న, పాల మల్లికార్జున, మాజీ కౌన్సిలర్ శివన్న, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ రాణాప్రతాప్, యూత్ వింగ్ నాయకులు సురేష్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాభిరాంకు ఘన స్వాగతం



పుష్ప గుచ్ఛం అందిస్తున్న చక్రవర్తి,పట్టాభితో టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు యుగంధర్

హిందూపురం టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త

స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మినేని పట్టాభి రామ్ శనివారం హిందూపురం వచ్చిన సందర్భంగా ఆయనకు ఎన్డీఏ కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వచ్ఛ హిందూపురం పేరుతో మున్సిపాలిటీలో కార్యక్రమాలు చురుగ్గా నిర్వహిస్తున్న టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు యుగంధర్ తదితరులు అందించారు. అదేవిధంగా జనసేన పార్టీ మండల అధ్యక్షులు చక్రవర్తి పూల బొకే అందించి స్వాగతం చెప్పారు. జనసేన రాష్ట్ర కార్యదర్శి డైరెక్టర్ భవాని శంకర్ పాల్గొన్నారు. మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో మున్సిపల్ చైర్మన్ రమేష్ టిడిపి పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రమోహన్ యాదవ్, కౌన్సిలర్ రాఘవేంద్ర, దుర్గా నాని తదితరులున్నారు.

## నారా లోకేష్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సింగిల్ విండో చైర్మన్ అంకె ఓబులేషు

కళ్యాణదుర్గం రూరల్ నవంబర్ 8 ప్రభాతవార్త



ప్రశంసా పత్రం అందుకుంటున్న దృశ్యం

2023 24 సంవత్సరం కాలంలో వైకాపా ప్రభుత్వ హయాంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బ్రహ్మసముద్రం మండల సింగిల్ విండో చైర్మన్ అంకె ఓబులేసు ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు వైకాపా హాయంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని పార్టీకి పేద ప్రజలకు అండగా నిలబడ్డారని పార్టీకి ఇలాంటి వారే అవసరమని కార్యకర్తలు నాయకులను ఎప్పుడు దృష్టిలో పెట్టుకుని తమ అధినేత చంద్రబాబు ప్రోత్సాహం అందిస్తుంటారని నారా లోకేష్ తెలిపారు. తన కష్టం దృష్టిలో ఉంచుకొని ప్రశంసా పత్రం అందించిన తమ నాయకులకు ఎప్పుడు రుణపడి ఉంటానని ఇదే ఉత్సాహంతో పార్టీకి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా పని చేస్తానని సింగిల్ విండో చైర్మన్ అంకె ఓబులేసు పేర్కొన్నారు కార్యకర్తల సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా చురుకైన ప్రతిభ కనబరిచిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటుందని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

## రామేశ్వర అలంకరణలో పేట వెంకటరమణుడు

హిందూపురం టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త



ప్రసిద్ధి చెందిన శ్రీ పేట వెంకటరమణ స్వామి ఆలయంలో కార్తీక శనివారం సందర్భంగా శివునికి పూజలు చేసే రాముని లా రామేశ్వరుని అలంకరణలో స్వామి వారు దర్శనమిచ్చారు. అద్భుతమైన ఈ అలంకరణలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో దేవాలయం పాలకమండలి అధ్యక్షులు భగీరథ నవీన్ చంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## భోరు వేశారు... కనెక్షన్ మరిచారు



నిరూపయోగంగా ఉన్న బోరు భావి

పరిగి, నవంబర్ 8 (ప్రభాత వార్త):

మండల పరిధి లోని స్థానిక దళిత వాడలోని (90 ఇండ్ల కాలనీ)బోరు భావి వేశారు కానీ కనెక్షన్ మరిచారు,ఆధికారులు గ్రామ ప్రజల దాహార్తి తీర్చడం లోఎందుకో నిమ్మకు నీరేత్తి నట్లు వ్యవహరిస్తున్నారనే దాంట్లో సంశయం లేదు, నియోజక వర్గ రాష్ట్ర మంత్రి వర్యులు ప్రజల అవసరాలను గుర్తించి నీటి సమస్య పై చొరవ తీసుకున్నారు,నియోజకవర్గం లో గ్రామ గ్రామాన పలు కాలనీ ల్లో భోర్లను వేయించారు,ఆదికార యంత్రాంగం మాత్రం, సూమారు సంవత్సర కాలం గడుస్తున్నా కాలయాపన చేస్తూ ప్రజల నీటి ఎద్దడి ఎరుగనట్లు ఉన్నారు ఇప్పుడే ఇలా ఉంటే రాబోయే వేసవి కాలం లో పరిస్థితి ఎలా ఉంటుందో.. ఇకనైనా ఆ బోరు బావికి కనెక్షన్ ఇచ్చి పైపుల ద్వారా నీటిని సరఫరా చేస్తారని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## కమనీయం శ్రీరంగనాథుని కళ్యాణం నేడు బ్రహ్మరథోత్సవం

హిందూపురం నవంబర్ 8 ప్రభాతవార్త



కళ్యాణం దృశ్యం

హిందూపురం ప్రాంతంలో ప్రసిద్ధి చెందిన గుడ్డం శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం సాయంత్రం ఆలయ ఆవరణలో కమనీయంగా శ్రీ రంగనాథుని కళ్యాణం జరిగింది. ఉదయం శ్రీవారి మూలవిరాట్ కో విశేష అభిషేకాలు ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి శ్రీవారి ఉత్సవమూర్తులను గోవింద నామస్మరణ మధ్య భక్తులు మోసుకొని వచ్చి కళ్యాణం వేదిక వద్ద ప్రతిష్టింపజేశారు. తదుపరి వేదమంత్రోచ్ఛారణలు మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. తదుపరి అన్న ప్రసాదం అందజేశారు.



హాజరైన భక్తులు

కార్యక్రమంలో ప్రధాన అర్చకులు గోవింద శర్మ, రాజ్యలక్ష్మి మోహన్ దంపతులు తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదివారం మధ్యాహ్నం ఒంటిగంటకు రథోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## బదిలీ కానున్న మున్సిపల్ కమీషనర్ ?

గుంతకల్లు, నవంబర్ 8 ప్రభాతవార్త



మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్

గుంతకల్లు మున్సిపల్ కమీషనర్ నయీమ్ అహమ్మద్ బదిలీ కానున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. కర్నూల్ జిల్లా ఆదోని మున్సిపాలిటీకి ఆయన బదిలీపై వెళ్ళనున్నట్లు విశ్వసనీయ సమాచారం. అక్కడి కమీషనర్ ఎం.క్రిష్ణ గుంతకల్లుకు రానున్నట్లు తెలుస్తోంది. పట్టణంలో పారిశుద్ధ్యం లోపించడం, పాలన గాడి తప్పిందనే విమర్శల నేపథ్యంలో రానున్న కౌన్సిల్ ఎన్నికల దృష్ట్యా మార్పు అనివార్యమైనట్లు చర్చ సాగుతోంది. వారం రోజుల్లో బదిలీ వ్యవహారం కొలిక్కి రానున్నట్లు వినికిడి. ఈ విషయంపై ప్రభాతవార్త కమీషనర్‌ను ఫోన్‌లో వివరణ కోరడానికి ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

## ఘనంగా కన్వీనర్ జన్మదిన వేడుకలు

రొళ్ల నవంబర్ 8 ప్రభాతవార్త:



కన్వీనర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న స్థానిక టిడిపి నాయకులు

స్థానిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం టిడిపి మండల కన్వీనర్ ఈరన్న జన్మదిన వేడుకలను పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువా పూలమాలలతో సత్కరించి ఆయురారోగ్యాలతో జీవించాలని స్థానిక టిడిపి నాయకులు కన్వీనర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఒక్కలిగ సాధికార కన్వీనర్ పాండురంగప్ప ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, మూర్తి టిఎన్టియుసి ఉపాధ్యక్షులు మూర్తి, పంచాయతీ అధ్యక్షులు నాగేంద్ర,యువ నాయకులు యోగానంద్, భరత్, హేమంత్,దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల చేరుకున్న పాదయాత్ర బృందం

మడకశిర నవంబర్ 08 ప్రభాతవార్త:



తిరుమల చేరుకున్న పాదయాత్ర భక్తులు

ఈ నెల 1వ తేది శనివారం మడకశిర నుండి కాలినడకతో తిరుమల తిరుపతికి పాదయాత్ర తో బైలు దేరిన పాదయాత్ర భక్తులు 8వతేది శనివారం తిరుమలకు చేరుకొన్నారు. పాదయాత్ర ను దిగ్విజయముగా పూర్తిచేసుకుని తిరుమల చేరిన పాదయాత్ర బృందం మేము కోరిన కోర్కెలు తీర్చే శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించి పునీతులమయ్యాని పాదయాత్ర భక్తులు చరవాణి ద్వారా తెలిపారు. గౌడనహళ్లి మాలే గౌడ్ మాట్లాడుతూ నేను కోరిన కోరికను తీర్చిన శ్రీ వేంకటేశ్వర స్వామిని ఏడుసార్లు పాదయాత్రతో దర్శిస్తానని మొక్కుకున్న నా కోరిక నెరవేరింది అందుకుగాను ఐదుసార్లు పూర్తి చేసుకున్న మిగిలిన రెండుసార్లు దర్శిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడనహళ్లి మాళేగౌడ్, వైబి.హళ్లి శిజీస్‌రెడ్డి, వెంకటరంగేగౌడ్,జి ఆర్.హనుమంతరాయప్ప, పరమేశప్ప లక్ష్మీనారాయణ తదితరులు సుమారు100మందివరకు ఉన్నారు.

## పీఏబీఆర్‌లో 5.157 టీఎంసీల నీటిమట్టం..!

- డ్యాంలోకి 840 క్యూసెక్కుల మేర ఇన్‌ఫ్లో
- నిరంతరాయంగా కొనసాగుతున్న విద్యుత్ ఉత్పత్తి

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త



నీటిమట్ట 435.400 అడుగుల చేరినట్లు చూపించే మీటర్

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)లో నీటి మట్టం శనివారం నాటికి 5.157 టీఎంసీలకు చేరింది. డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ముత్యాలప్ప, గంగమ్మ, లక్ష్మీదేవి, రేణుక తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే...ఆగస్టు 1వ తేదీ నుంచి డ్యాంలోకి బెలుగుప్ప మండలంలోని జీడిపల్లి జలాశయం నుంచి కృష్ణా జలాలు చేరుతుండగా అదేనెల 2వ తేదీ నుంచి ఉరవకొండ మండలం మోపిడి గ్రామంవద్దగల హెచ్ఎల్‌సీ లింక్ ఛానల్ నుంచి తుంగభద్ర జలాల చేరిక మొదలైంది. పీఏబీఆర్ జలాశయం పూర్తి నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం 5.157 టీఎంసీలకు (435.400 మీటర్లు) చేరిందని వారు తెలిపారు. డ్యాంలోకి హెచ్ఎల్‌సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 40 క్యూసెక్కులు, హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 800 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. డ్యాం నుండి కుడి కాలువ 35 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికు 785 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 55 క్యూసెక్కులు, గ్యాలరీ/ఎవబరేటింగ్ లాస్ 25 క్యూసెక్కులు తదితరాలు కలిపి 900 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని వివరించారు. కాగా డ్యాంలో విద్యుత్ ఉత్పత్తి నిరంతరాయంగా కొనసాగుతోందని అధికారుల ద్వారా తెలిసింది.

## ఉరవకొండ చెరువులో ఆకట్టుకొంటున్న కలువపూలు..!

- వందలకొద్ది విరబూయడంతో చెరువుకు కొత్త శోభ



ఉరవకొండ చెరువులో పెరిగి ఆకట్టుకొంటున్న కలువ పూలు

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలోని బీబీ జైనబ్బీ దర్గా పక్కనగల చెరువులో కలువ పూలు వాటి సహజమైన అందంతో చూపరులను విశేషంగా ఆకట్టుకొంటున్నాయి. లేత గులాబీ రంగులోని కలువపూలు వందల సంఖ్యలో వికసించి కళ్లకు ఇంపుగా కనిపిస్తున్నాయి. చెరువు ఉపరితలంపై ఆకుల మధ్య తేలియాడే పూలు మనసుల్లో ప్రశాంతతను నింపుతున్నాయి. చెరువుకు పక్కన చాబాల, హోతూరుకు వెళ్లే రోడ్డు ఉండటంతో ఆ రోడ్డు గుండా రాకపోకలు సాగిస్తున్న పాదచారులు, వాహనదారులు చెరువులోని కలువ పూలను చూసి ముగ్ధులవుతున్నారు. భారతదేశంలో కలువ పూలను పవిత్రమైనవిగా భావించి లక్ష్మీదేవికి, మహాశివుడికి పూజలలో ఉపగించడం అనాదిగా వస్తోంది. కలువ పువ్వు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పుష్పంగా ఉన్న విషయం తెలిసిందే.

## పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

- కార్తీక శనివారం కావడంతో కొనసాగిన భక్తుల రద్దీ

ఉరవకొండ, నవంబర్ 8 ప్రభాతవార్త



ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీలోగల పంచముఖ ఆంజినేయస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం కార్తీక తదియ శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు సాయి క్రిష్ణ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తికి వడల హారంతో ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. కార్తీక మాసం కావడంతో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారికి దర్శించుకొని అర్చనలు, పూజలు చేయించగా వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## మద్యం దుకాణాలకు టెండర్ల ఆహ్వానం

గుత్తి, నవంబర్ 8 ప్రభాతవార్త



ఎక్సైజ్ సిఐ ఉమాదేవి మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఖాళీగా ఉన్న మద్యం దుకాణాల కోసం రీ నోటిఫికేషన్ జారీ అయినట్లు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి తెలిపారు. గుత్తి గ్రామీణ ప్రాంతంలోని దుకాణం నెంబరు 62, 63, పామిడి మండలంలోని 66, పెద్దవడుగూరు మండలంలోని 72 నెంబర్ల దుకాణాలకు ఆసక్తి ఉన్నవారు ఈనెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ నెల 12న లాటరీ ద్వారా ఎంపిక జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు

## వైకాపా నుండి టిడిపిలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

గుడిబండ నవంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు చిత్తనగిరి యప్ప, చిత్తయ్య ,రంగస్వామి, మురళీధర్ చిత్రలింగప్ప, కరియన్న, కరియప్ప ఈరన్న చంద్రశేఖర్ ,కుమార్, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.వీరిని ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మీనరసప్ప, నాగరాజు, సింగిల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జయన్న, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కడ్లే గౌరమ్మ అమ్మవారి హారతులు

మేళ తాళాల నడుమ నీలకంఠేశ్వర స్వామి వారికి సమర్పణ

ఉరవకొండ నవంబర్ 8 ప్రభాతవార్త



కడ్లే గౌరమ్మ అమ్మవారి మూల విరాట్

పట్టణంలోని 13వ వార్డులో కొలువైన కడ్లే గౌరమ్మ అమ్మవారి హారతుల కార్యక్రమం స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం కార్తీక తదియ శనివారం రాత్రి వైభవంగా జరిగింది. కార్తీక పౌర్ణమి ఈనెల 5వ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా రాత్రి మహిళలు, యువతులు, చిన్నారులు హారతులను మేళ తాళాలు నడుమ ఆలయం నుండి హారతులను తీసుకెళ్లి దారి పొడవునా బాణాసంచా పేల్చుతూ స్థానిక కామనకట్ట ప్రాంతంలోగల నీలకంఠేశ్వర స్వామి వారి ఆలయానికి చేర్చి స్వామివారికి సమర్పించారు.



అమ్మవారి హారతులను ఊరేగింపుగా తీసుకువెళుతున్న మహిళల దృశ్యం

హారుతుల మహోత్సవంలో పెద్దఎత్తున ప్రజలు తరలివచ్చి అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకొని మంత్రముగ్ధులయ్యారు. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారి ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లో కొలువుదిర్చి మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గవిమఠ సంస్థానంలోని బావిలో నిమజ్జనం చేయడంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

03ATP08_03ATP08.qxd 08-11-2025 PM 10:43 Page 1



## భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

**- మంత్రి నారా లోకేష్‌కు భవన నిర్మాణ కార్మిక సంఘం వినతి**

అనంతపురం నవంబరు 8 ప్రభాతవార్త



మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందచేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణ

ఎన్నికల ముందు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని జిల్లాకు విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు ఏఐటీయూసీ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.రామకృష్ణశనివారం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రద్దుతో... నిర్మాణ రంగంపై ఆధారపడి జీవిస్తున్న రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు ప్రభుత్వం, కార్మికశాఖ ద్వారా పొందాల్సిన ప్రయోజనాలకు దూరమయాయ్యరన్నారు. గతంలో సంక్షేమ బోర్డు ద్వారా గుర్తింపు కార్డులు పొందిన కార్మికులకు ప్రమాద బీమా, ఆర్థిక సాయం అందేవని నారా లోకేష్‌కు ఆయన వివరించారు. ఎన్నికల ముందు ప్రచారంలో భవన నిర్మాణ కార్మికులకు తమ ప్రభుత్వం వస్తే సంక్షేమ బోర్డును పునరుద్ధరించి..పెండిరగ్‌లో ఉన్న క్లైమ్‌లన్నింటిని పరిష్కరిస్తామని ఇచ్చారని. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ బోర్డుకు కోటి రూపాయిలు జమ చేయాలని మంత్రిని రామకృష్ణ కోరారు.

## ఒత్తిడికి ఉపశమనం "హాస్య"

**- మానవత కన్వీనర్ తరిమెల అమరనాథ రెడ్డి**



మాట్లాడుతున్న మానవత కన్వీనర్ తరిమెల అమరనాథ రెడ్డి

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

స్థానిక వివేకానంద యోగా కేంద్రంలో శనివారం హాస్య భారతి ఆధ్వర్యంలో "హాస్య వల్లరి" కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి మానవత కన్వీనర్ తరిమెల అమరనాథ రెడ్డి అధ్యక్షత వహించి నేడు దయ నందిత జీవితంలో మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కేవలం హాస్యంతోనే సాధ్యమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యకరమైన హాస్య సమ్మేళనం అవసరం ఎక్కువగా ఉందని, తన అనుభవాల్ని హాస్యాన్ని జోడించి ఆసీనులను అలరించినారు. ప్రతినెల రెండవ శనివారం జరిగే హాస్యభారతి కార్యక్రమంలో హాస్య రసాన్ని పండించే వారికి హాస్యబ్రహ్మ అమలదిన్నె గోపీనాథ్ జ్ఞాపకంతో హాస్య పురస్కారంతో సత్కరించడం ఆనవాయితీ ఇదే క్రమంలో నేడు యూట్యూబ్‌లో నవ్వులు పండిస్తున్న "బాలు", "గౌరి"లకు హాస్య భారతి ఆధ్వర్యంలో సత్కరించారు.

నవ్వడం భోగం..నవ్వించడం యోగం..నవ్వకపోవడం రోగం...నవ్వితే హ్యాపీ..నవ్వకపోతే బిపి.. అంటూ హాస్యభారతిలో పాల్గొన్న కొందరు తమ అనుభవంలో, ఉన్న జోకో, మాట, పద్య రూపంలో నవ్వులు పూయించారు. కార్యక్రమ నిర్వహణ గుంటి మురళీకృష్ణ, సమన్వయకర్తగా మానవత కో కన్వీనర్ సలీమ్ మాలిక్ వ్యవహరించగా, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి శ్రీనివాసులు, ఉపాధ్యాయులు మిద్దె మురళి, న్యాయవాదులు షేక్ సైఫుద్దీన్, శ్రీనివాసులు, మహిళా మిమిక్రీ, యోగా శిక్షణ నిపుణులు కృష్ణవేణి, మాలతి, విశ్రాంత ఉపాధ్యాయులు రియాజుద్దీన్, షరీఫ్, రవిచంద్ర, సాధు శేఖర్, దివాకర్, నగరంలోని ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## భక్త కనకదాసు జీవితం లోకానికి స్ఫూర్తిదాయకం

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు**

అనంతపురం కల్చరల్, నవంబర్ 8 ప్రభాతవార్త



కనకదాసు విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కురుబల ఆరాధ్య దైవం శ్రీ భక్త కనకదాసు జీవిత చరిత్ర ఈ లోకానికి స్ఫూర్తిదాయకమని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్ బాబు సూచించారు. కనకదాసు జయంతి ఉత్సవాల్లో భాగంగా శనివారం గుత్తి రోడ్డులో ఉన్న కనకదాస విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్త కనకదాసు సూచించిన మార్గంలో నేటి ప్రజలు ఆయన అడుగుజాడలను నడుచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయన భక్తికి మెచ్చి శ్రీకృష్ణుడే సాక్షాత్తు దర్శనం ఇచ్చినటువంటి గొప్ప వాగ్గేయకారుడని పేర్కొన్నారు. నేటి కురవ కులానికి ఆరాధ్య దైవంగా భావించడం మన అందరి అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబుతోపాటు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర, రాష్ట్ర సహాయకార్యదర్శి డీకే రామలింగ, ఎస్సీ జనసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు దాసగానిపల్లి కుల్లాయప్ప, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ యనమల, బీసీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు మనోహర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు వర్ధన్ గౌడ్, భరత్, గౌతమ్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు మేరకు మరో మారు ఎన్ఆర్ ఫర్టిలైజర్స్‌కు షోకజ్ నోటీసులు

ఏ డి ఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, నవంబర్ 08 ప్రభాతవార్త



ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణదారునికి నోటీసులు అందజేస్తున్న దృశ్యం

హైకోర్టు ఉత్తర్వులలో ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణదారునికి తాజాగా షోకాజ్ నోటీసు జారీ చేసి, దుకాణదారుడు తగినంత సమయం ఇవ్వమని డీలరు సంజాయిషీ విన్న తర్వాత హైకోర్టు హైకోర్టు ఆదేశాల మేరకు తాజా షోకాజ్ నోటీసు ఏ ఓ వెంకట కుమార్ లతో కలిసి జారీ చేసి డీలరు తో సంత కాలు తీసుకుని,అమ్మకాలు నిలుపు దల చేయాలంటూ ఆదేశాల జారీ చేయడం జరిగిందని ఏడిఏ జి ఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.

## గుండెపోటుతో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని చెన్నంపల్లి గ్రామం దళిత కాలనిలో నివాసం ఉండు వి.నారాయణస్వామి (55) శనివారం గుండెపోటుతో మృతిచెందాడు బంధువులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి.మృతుడు నారాయణస్వామి ట్రాక్టర్ డ్రైవర్‌గా జీవనం సాగించేవారు,శనివారం ఉదయం గేదెలను మేపుతూ ఉండగా మృతుడు కుప్పకూలి పడిపోవడంతో బంధువులు గమనించి నార్పల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు,వారికి ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు.కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబంలో తీవ్ర విషాద వాతావరణం ఏర్పడింది.

## మంత్రి నారా లోకేష్‌ను కలసిన ఎంపీపీ



మంత్రి నారా లోకేష్,ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తో ఎంపీపీ సునీత,ఎంపీటీసీలు

బుక్కరాయసముద్రం నవంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు 538వ జయంతి సందర్భంగా అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కాంస్య కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించడానికి విచ్చే ఐటి,విద్యాశాఖ మంత్రివర్యులు నారాలోకేష్ ను శింగనమల నియోజకవర్గం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తోపాటు బుక్కరాయసముద్రం ఎంపీపీ దాసరి సునీత,ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిశారు.

## కురాష్ పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు



కురాష్ ఛాంపియన్‌షిప్ పోటీలను ప్రారంభిస్తున్న అతిథులు

అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి కురాష్ ఛాంపియన్ షిప్ పోటీలలో పలు జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ప్రారంభ కార్యక్రమానికి మీనాక్షమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవికాంత్ రమణ, మాంటిస్సోరి ఎలైట్ పాఠశాల కరస్పాండెంట్ భరత్ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి అండర్-14, 17, 19 విభాగాలలో 400 మందికిపైగా క్రీడాకారులు కురాష్ ఛాంపియన్ షిప్ పోటీలకు హాజరయ్యారు. రెండు రోజులపాటు జరగనున్న పోటీలలో తొలిరోజు అండర్-14 బాలికల విభాగంలో 24 కెజిల విభాగంలో అనంతపురంకు చెందిన కీర్తన, రమ గోల్డ్ మెడల్, 28 కెజిల విభాగంలో గంగ అఖిల, 32 కెజిల విభాగంలో సింధు, 36 కెజిల విభాగంలో మంజుళ, 40 కెజిల విభాగంలో అఖిల, 48 కెజిల విభాగంలో అక్షిత, సమిరలు గోల్డ్ మెడల్ సాధించారు. అదే విధంగా పలు విభాగాల నుంచి స్వీటి బెహారా, బిందు ప్రియ, మణికల, పావణికృష్ణ, మధర్, లలిత లక్ష్మి, వైష్ణవిలు సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. ఈ పోటీలకు పార్థసారథి, రాజశేఖర్‌లు అబ్జర్వర్లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎ స్‌జిఎఫ్ కార్యదర్శిలు శ్రీనివాసులు, శకుంతల, లక్ష్మినారాయణ, సుహాసిని, పిడి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## రుషిస్పంగముని జ్ఞాపకార్థం అన్నదానం



అన్నదానం చేస్తున్న ఎస్ఐ రామాంజినేయులు దంపతులు

శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని శింగనమల క్రాస్ వద్ద శనివారం రుషి స్పంగమహాముని, శ్రీరంగరాయల వారి జ్ఞాపకార్థం 19వ శనివారం అన్నదానం, పూజా కార్యక్రమం నంద్యాల సిసిఎస్ ఎస్ఐ బాలరామాంజినేయులు యాదవ్ చేతులు మీదుగా నిర్వహించారు. అనంతరం రామ్‌చరణ్ యాదవ్, ఎస్సై బాలరామాంజినేయులు దంపతులను శాలువాతో సత్కరించి రుషి స్పంగముని జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్ప యాదవ్, రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, శివపురం పెద్ద వెంకటప్ప, షేక్షావలి, ఆది, మధుయాదవ్, కృష్ణ, టీచర్ సుంకన్న, కరెంట్ అనిల్, రవి, నల్లప్ప, మండల పరిధిలోని పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి అనంతపురం జిల్లా రుణం తీర్చుకోలేనిది

*మొదటిపేజీ తరువాయి...*

కృషి చేశామని, అనుమతులు సాధించడమే కాదు జిల్లాలో ఆర్డిటి సేవలను ప్రోత్సహిస్తామని అందుకు తాను బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. బహిరంగ సమావేశానికి అధ్యక్షత వహించిన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత భావితరాల భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ అకుంఠిత దీక్ష దక్షతలతో కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల ప్రతిపక్షం పాలనలో బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ పనులు పట్టించుకోలేదని గంపెడు మట్టిని కూడా తీయలేకపోయారని విమర్శించారు. కరువు పీడిత ప్రాంతంగా అత్యంత వెనుకబడిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజల జీవనాడి రైతుల కలల ప్రాజెక్టు బిటిపి కుందుర్పి బ్రాంచ్ కెనాల్ ద్వారా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని 114 చెరువులకు సాగునీరు అందించే బృహత్ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ బాబుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, హిందూపురం ఎంపీ పార్థసారథి ప్రసంగిస్తూ తెలుగుదేశం పార్టీకి బీసీలే బలమని అందుకే బీసీ సామాజిక వర్గాలకు అత్యంత ప్రాధాన్యత నిచ్చి అభివృద్ధి బాటలో నడుపుతున్నారని అన్నారు. కురుబల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు కురుబలకు జీవనాధారమైన గొర్రెల పెంపకానికి రుణాలు గొర్రెలకు భీమ పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పయ్యావుల కేశవ్, ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకట శివుడు, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, కందికుంట వెంకట ప్రసాద్, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్, బండారు శ్రావణిశ్రీ, తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. భక్త కనకదాస వేడుకల్లో పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు

అమడగూరు, నవంబర్ 8 ప్రభాతవార్త

మండలంలోని ఏ.కొత్తపల్లి గ్రామంలో వెలసిన శ్రీకోదండరామలక్ష్మణ సీతా ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి పంచామృతాభిషేకాలు, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీకమాసం పురస్కరించుకుని గ్రామస్తులు ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు దత్తు అయ్యప్పస్వామి విచ్చేసిన భక్తదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



స్వామివారికి పూజలు నిర్వహించిన దృశ్యం ←

## జెవివి అభివృద్ధిలో రోగప్ప పాత్ర కీలకం

**- మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్**



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డా.గేయానంద్

అనంతపురం, నవంబర్ 8 ప్రభాతవార్త బ్యూరో

మంత్రి గారి రోగప్ప ఉమ్మడి అనంతపురం జిల్లా జన విజ్ఞాన వేదిక అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అలాంటి వ్యక్తి లేకపోవడం సంఘానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సంగమేస్ నగర్‌లోని జెవివి కార్యాలయంలో మంత్రి గారి రోగప్ప సంతాప కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..అప్పటి రాష్ట్ర ప్రభుత్వము, జన విజ్ఞాన వేదిక కలిసి నిర్వహించిన అక్షరాస్యత కార్యక్రమంలో తను ఎంతో చురుగ్గా పాల్గొనేవారని అన్నారు. "పల్లె సుద్దులు" అనే సాంస్కృతిక కార్యక్రమంలో రోగప్ప చాలా కీలకంగా వ్యవహరించే వారని అన్నారు. గత 30 ఏళ్లుగా జన విజ్ఞాన వేదికతో ఆయనకు ఎంతో అనుబంధం ఉందని అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఉద్యోగం, ఉద్యమ సహచరుడు ఈరోజు మన మధ్యన లేకపోవడం చాలా ఆవేదన కలిగించే విషయమన్నారు. అక్టోబర్ 31న ఆయన మరణించారనే వార్త జీర్ణించుకోలేకపోయానని రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ అన్నారు. అక్షరాస్యత కార్యక్రమం జయప్రదం చేయాలని ఉద్దేశంతో ఆనాడు ఊరూ రా సైకిళ్ల మీద తిరిగేవారమని, వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు అయినప్పటికీ పల్లె భాషలో చాలా సహజంగా మాట్లాడి ఎదుటి వాళ్లను నవ్వించడం ఆయనలో గొప్ప లక్షణమని ఈ సందర్భంగా తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు కె.పి.చిత్తప్ప అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి డా.ఆదిశేషు, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరరాజు, జిల్లా కోశాధికారి మహమ్మద్ జిలాన్, మాజీ జిల్లా అధ్యక్షుడు పి.వెంకటరామిరెడ్డి, మాజీ జిల్లా కార్యదర్శి కెంచా లక్ష్మినారాయణ, జిల్లా నాయకులు జగదీష్, అర్జున్ నాయక్, ప్రసాద్ రెడ్డి, తిరుపాల్, రామిరెడ్డి, రామకృష్ణ, ప్రసాద్, శాంతరాజు రాఘవేంద్ర, సింహాద్రి సమత నాయకురాలు నాగరత్న, శశికళ, లలిత పాల్గొన్నారు.

## ఇమామ్ ప్రస్తానం పుస్తకాన్ని ఆవిష్కరించిన వైసిపి నేతలు

అనంతపురం సిటీ, నవంబర్ 8 ప్రభాతవార్త

సామాజిక కార్యకర్త, అనంతపురంకు చెందిన ప్రముఖ రచయిత కదలిక ఇమాం ప్రస్తాన పుస్తకావిష్కరణను శనివారం తిరుపతిలో నిర్వహించారు. ప్రముఖ రచయిత భూమన అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రాయలసీమ ప్రాంతంలోని వెనుకబాటు తనాన్ని ఎత్తి చూపుతూ కదలిక మాస పత్రిక ద్వారా ఇమామ్ ప్రస్తానాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇమామ్‌పై అతని సమకాలికులు, స్నేహితులు, సహచరులు రాసిన 50 వ్యాసాలను ఇమామ్ ప్రస్తానం పుస్తకంలో ప్రచురించారు. దివంగత ముఖ్యమంత్రి డ.ఆవైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి సన్నిహితుడిగా పోతిరెడ్డి పాడు వరకు చేసిన పాదయాత్రలో ఇమామ్ చివరి వరకు ఆయన వెంట ఉన్నారని ఈ సందర్భంగా వక్తలు గుర్తు చేశారు. అదే విధంగా ఎ మర్జెన్సీ సమయంలో తనతోపాటు ఇమామ్ జైలులో గడిపిన అనుబంధాన్ని టిటిడి మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. పుస్తకావిష్కరణ కార్యక్రమంలో వైసిపి ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నారాయణ స్వామి, అంబటి రాంబాబు, ఆర్‌కె.రోజ, ఎంపి గురుమూర్తి, తిరుపతి మేయర్ డా.శిరీష, ఎమ్మెల్సీ డా.సుబ్రహ్మణ్యం, సీనియర్ పాత్రికేయులు రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బస్సులో మిస్సింగ్ అయిన బ్యాగులు అప్పగింత



బ్యాగులను అందచేస్తున్న డిఎం మురళీధర్

తాడిపత్రిటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త

బస్సులో మిస్సింగ్ అయిన బ్యాగులను తాడిపత్రి ఆర్టీసీ డిపో మేనేజర్ బి.మురళీధర్ శనివారం బాధితులకు అందచేశారు. వివరాలు ఇలా వున్నాయి. పులివెందులకు చెందిన బి.ప్రభుదానం, బి.పద్మలకు చెందిన రెండు బ్యాగులు గుత్తి నుండి తాడిపత్రి బస్సులో మిస్సింగ్ అయ్యాయి. అందులో రెండు విలువైన సెల్‌ఫోన్లు, దుస్తులు, కొన్ని విలువైన డాక్యుమెంట్లు వున్నాయి. తాడిపత్రి బస్టాండ్‌లో డిపో మేనేజర్ బి.మురళీధర్ సెక్యూరిటీ సిబ్బంది సమక్షంలో భద్రంగా వారికి అప్పగించారు. దీంతో వారు డిపో మేనేజర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నారాలోకేష్‌ను కలిసిన మాజీ జడ్పిటిసి శాలిని

శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త



అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నియోజకవర్గ పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను శింగనమల మాజీ జడ్పిటిసి శాలిని, చితంబర దొర కలిశారు.

నారాలోకేష్‌తో మాట్లాడుతున్న మాజీ జడ్పిటిసి శాలిని

## భక్త కనకదాసు జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త



జ్ఞాపికతో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ భక్త కనకదాసు జయంతి సందర్భంగా జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పుట్టపర్తి విమానాశ్రమం నుంచి తిరుగు ప్రయాణమైన రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను జిల్లా మంత్రులు, ప్రజా ప్రతినిధులు నాయకులతో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన రానున్న రోజుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాను ఐటి హబ్‌గా అభివృద్ధి చేస్తామని, ఆర్డిటి సంస్థకు సంబంధించిన ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్‌ను పూర్తి చేసి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినందుకు నారాలోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రిటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త



వధూవరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే జె.సి

తాడిపత్రి పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న ఆర్‌వి స్వామి కళ్యాణ మండపంలో శనివారం జరిగిన వివాహ వేడుకకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి గిఫ్ట్ అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## బోయ, వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియ కార్యరూపం దాల్చేలా చొరవ చూపండి

*మొదటిపేజీ తరువాయి...*

నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడిన ఈ సమయంలో రాష్ట్రంలోని వాల్మీకి, బోయ సమాజం తమ న్యాయమైన హక్కులు పొందుతామని ఎంతో ఆశ, ఆతృతతో ఎదురు చూస్తోందని విజ్ఞప్తి చేశారు. 2016లో నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రొఫెసర్ సత్యపాల్‌ను ఏకసభ్య కమిషన్‌గా నియమించి ఈ సమస్యపై సమగ్ర అధ్యయనం చేయమని ఆదేశించారని వివరించారు. ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి వాల్మీకి, బోయాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సిఫార్సు చేసిందని తెలిపారు. 2017లో చంద్రబాబు నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. తదనంతరం భారత జనగణన కమిషన్ ఉప డైరెక్టర్ జనరల్ ఆరు ప్రశ్నలతో రాష్ట్రాన్ని వివరణ కోరారని వెల్లడించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ ప్రభుత్వం తగిన సమాధానం ఇవ్వకపోగా మరో కమిషన్‌ను నియమించి రాయలసీమ ప్రాంతానికి చెందిన వాల్మీకులను మాత్రమే ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయం తీసుకుందని తెలిపారు. దాంతో రాజకీయ పరంగా సమాజంలో విభేదాలు సృష్టించే చర్యగా మారిందని వివరించారు.

దశాబ్దాల కాలంగా వాల్మీకి, బోయ సమాజం వేట, అటవీ ఉత్పత్తులపై ఆధారపడి అత్యంత దారిద్ర్యంలో జీవిస్తోందని పేర్కొన్నారు. భాష, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ఒకే విధంగా ఉన్నందున పొరుగునున్న కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకి బోయలను ఎస్టీలుగా గుర్తిస్తున్నారని వివరించారు. వాల్మీకి బోయ సమాజ పరిస్థితి పట్ల సానుకూల దృక్పథంతో ఆలోచించి కేంద్రం వ్యక్తపరిచిన ఆరు అంశాలపై త్వరతిగతిన అధికారుల ద్వారా కేంద్రానికి నివేదిక అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సహృదయ చర్యకు తామే కాకుండా వాల్మీకి, బోయ సమాజం తరతరాలపాటు కృతజ్ఞతతో ఉంటుందని విన్నవించారు.

## ప్రజలకు మంచి చేసిన కూటమి ప్రభుత్వ పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లండి





ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం, హాజరైన కార్యకర్తలు

*మొదటిపేజీ తరువాయి...*


నారా లోకేష్ కేడర్ కు పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం పర్యటనలో భాగంగా ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అధికారంలోకి వచ్చాక ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించాం. దేశంలో ఎక్కడాలేని విధంగా 4వేల పెన్షన్, చదువుకునే పిల్లలందరికీ తల్లికి వందనం, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు పథకాలను అమలు చేస్తున్నాం. ఒక్క పెన్షన్లపైనే 40వేలకోట్లు ఖర్చుపెడుతున్నాం. ఇకపై ప్రతి మూడునెలలకు ఒక కార్యక్రమం ఇస్తాం. వీటన్నింటినీ సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ప్రతిపక్షంలో ఉన్నపుడు అనేక కేసులు పెట్టించుకుని ఇబ్బందిపడ్డారు, దెబ్బలు తిన్నారు, పనిచేసేవాళ్లను గుర్తించేందుకే ఈరోజు ఉత్తమ కార్యకర్తలతో భేటీ అవుతున్నామన్నారు. కార్యకర్తలు పార్టీని నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ వంటి కార్యక్రమాల్లో ప్రతిభ చూపినవారిని గుర్తిస్తామని, పనిచేసిన వారిని జల్లెడబట్టి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామన్నారు. పార్టీ పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమంలో కేడర్ భాగస్వాములు కావాలని, ప్రజలకు చేసిన మంచిని వివరించాలని తెలిపారు. చేసిన మంచిని ప్రజలకు చెప్పుకోలేకపోవడం వల్లనే 2019లో ఓటమి చెందామని అన్నారు. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలు కోసం తామెప్పుడూ అండగా ఉంటామని,. పార్టీలో సంస్కరణలు తెచ్చేందుకు పోరాడానని,. కొంతమందికి పనిజరగకపోతే సోషల్ మీడియా ఎక్కుతున్నారని, అది మంచి పద్ధతి కాదన్నారు. కార్యకర్తలు పోరాడాల్సింది మన రాజకీయ ప్రత్యర్థి వైసిపితో మాత్రమేనని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్నా, అధికారంలో ఉన్నా మన అధినేత చంద్రబాబు నాయుడు 75ఏళ్ల వయసులో కూడా ఎంతో కష్టపడుతున్నారు. అందుకే వారిలో వయోభారం కనపడదు. పార్టీలో సమస్యలుంటే పరిష్కరించడానికి ఎంపి, ఎమ్మెల్యే, ఇన్ ఛార్జి మంత్రి, నేను ఉన్నా. నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటా. పార్టీ పిలుపు ఇచ్చే అన్ని కార్యక్రమాలు చిత్తశుద్ధితో అమలుచేస్తూ, చేసింది సమర్థవంతంగా జనంలోకి తీసుకెళ్తే 2029 ఎన్నికల్లో కూడా జయం మనదే. అధికార గర్వం, అహంకారం వీడి టీమ్ వర్క్ గా పనిచేయాలి. మంత్రులందరం రాష్ట్రానికి మేలు చేయాలనే తపనతో పనిచేస్తున్నాం. అధికారంలోకి వచ్చాం కదా అని గతంలో మనం పడిన కష్టాలను మరువద్దు. నాపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఎటెంప్టివ్ మర్డర్ కేసుపెట్టారు. చంద్రబాబును 53రోజులు అన్యాయంగా జైలులో ఉంచారు. ఉత్తమ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటాం. నామినేటెడ్ లో ఇప్పుడు మొదటిరౌండ్ మాత్రమే పూర్తయింది. మరో రౌండ్ ఉంది, కంగారు వద్దు. పనిచేస్తూ వెళ్తే పార్టీ మిమ్మల్ని కచ్చితంగా గుర్తిస్తుంది. నేను మర్చిపోయినా చంద్రబాబు మిమ్మల్ని మర్చిపోరు. ఈ సమావేశంలో జిల్లా ఇన్ ఛార్జి మంత్రి టిజి భరత్, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, అనంతపురం పార్లమెంటు ఇన్చార్జి వెంకటశివుడు, జోనల్ కోఆర్డినేటర్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్ర పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 08-11-2025 PM 10:38 Page 1



# కొండ ప్రాంతంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు...

- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పట్టాభి హామీ...
- మడకశిర మున్సిపాలిటీలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి పర్యటన..
- మడకశిర కౌన్సిలర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం, సమస్యలపై చర్చ



కౌన్సిలర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పట్టాభి. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.

**మడకశిర టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త**

స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ద్వారా మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ హామీ ఇచ్చారు. స్వచ్ఛాంధ్ర మిషన్ ద్వారా మున్సిపాలిటీల అభివృద్ధికి సంబంధించిన వివరాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించడంలో భాగంగా మడకశిర మున్సిపాలిటీలో పట్టాభి శనివారం పర్యటించారు. పర్యటన సందర్భంగా తన క్యాంపు కార్యాలయానికి వచ్చిన పట్టాభికి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు ఘన స్వాగతం పలికారు. తదనంతరం మడకశిర పట్టణంలోని 13, 14, 15 వార్డుల్లో ఎమ్మెల్యే మరియు మున్సిపల్ కమిషనర్ జగదీష్, మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, స్థానిక అధికారులతో పట్టాభి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని డంపింగ్ యార్డులను ఆయన పరిశీలించారు. 13, 14, 15 వార్డుల్లో కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలతో పట్టాభి మమేకమయ్యారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ప్రతి సమస్యను తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పారిశుధ్య నిర్వహణ విషయంలో తీసుకుంటున్న చర్యలపై మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పర్యటన పూర్తయిన తర్వాత మున్సిపల్ అధికారులు మరియు కౌన్సిలర్లతో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టాభి సమీక్ష సమావేశం నిర్వహించారు. మడకశిర పట్టణంలోని సమస్యలన్నింటిపై చర్చించారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుండి మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మడకశిరలోని సమస్యలపై కౌన్సిలర్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పట్టాభికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్ .పార్టీ కన్వీనర్లు, మున్సిపల్ అధికారులు, సింగిల్ విండో అధ్యక్షులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# కనకదాసు చూపిన మార్గంలో అందరం కలిసికట్టుగా నడుద్దాం

- ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు - మాజీమంత్రి శంకరనారాయణ



మాట్లాడుతున్న మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ,కనకదాసు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్‌డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ సంఘం నాయకులు

**ధర్మవరంటౌన్, నవంబరు 8 ప్రభాతవార్త**

కనకదాసు చూపిన మార్గంలో అందరం కలిసి కట్టుగా నడుద్దామని మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, ఏపీసీడ్స్, రాష్ట్ర కార్పరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య పిలుపు నిచ్చారు. కనకదాసు జయంతి సందర్భంగా ధర్మవరం పట్టణంలో లక్ష్మీచెన్నకేశవపురం లోగల యశోదమ్మ వకీలు పెదయ్య కురుబ కల్యాణ మండపం నుంచి బైకు ర్యాలీ నిర్వహిస్తూ సాయిబాబా గుడి, ఆర్టీసీ బస్టాండ్, కాలేజ్ సర్కిల్ మీదుగా కళాజ్యోతికి చేరుకున్నారు. బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం కళాజ్యోతిలో ఉన్న కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంతకు మునుపు ర్యాలీలో గురవయ్యలు కోలాటాలు చేస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శంకరనారాయణ, ఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, కురుబ కల్యాణ మండపం ప్రసిడెంట్ మాలగుండ్ల మల్లికార్జున మాట్లాడుతూ.. కులవివక్ష, అన్యాయం నిండినకాలంలో మానవత్వం అనే పవిత్ర మంత్రాన్ని సమాజానికి అందించారన్నారు. కనకదాసు భక్తి ఉద్యమాన్ని సామాజిక సమానత్వ సాధనంగా మలిచిన మహామానవుడన్నారు. కేవలం భక్తి కవిత్వమే కాకుండా ప్రజల్లో చైతన్యం నింపిన తాత్విక గ్రంధాలున్నాయన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహానుబావుల త్యాగాలను గౌరవించి వారి ఆలోచనలను ప్రోత్సహిస్తామన్నారు. అనంతరం లోనికోటలో నూతనంగా ఏర్పాటు చేసిన కనకదాసు విగ్రహావిష్కరణ చేశారు. అదేవిధంగా అన్నదాన కార్యక్రమాన్ని పెద్దఎత్తున చేపట్టారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం నాయకులు కురుబ కల్యాణమండపం సెక్రటరీ బలరాం, నాయకులు మాల గుండ్ల రవీంద్ర,చెలిమి పెద్దన్నపూజారి నరసింహులు, చెలిమి రామయ్య,గవ్వలనారాయణస్వామి కోటివెంకటేశ్, గవ్వలబాబు, గొట్లూరు శివయ్య, పోతుకుంట రమేశ్, అద్రమహేశ్, గిరిక నాగేంద్ర, గిరక నారాయణస్వామి, కత్తె కొట్టాల నరసింహులు, మల్లన్న, కపాడంఈశ్వరయ్య, చికెన్ నాగేంద్ర, గస్తీ నాగభూషణ, గవ్వల ఆది, టీచర్ గోవిందు, కోటి సంజీవ్, కోటి బాబు, కోటి మోహన్ పాల్గొన్నారు.

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్


భద్రత ఏర్పాట్లపై చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ , ఎస్పీ, ఆర్జే రత్నాకర్, అడిషనల్ ఎస్పీ, జేసీ తదితరులు

**పుట్టపర్తి, నవంబరు 8, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాల కోసం పుట్టపర్తికి విచ్చేసే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనలకు కట్టుదిట్టంగా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పి ఎస్.సతీష్ కుమార్ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ రత్నాకర్, జాయింట్ కలెక్టర్ మోర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ అంకిత సూరణ మహావీర్, వివిధ శాఖల అధికారులతో కలిసి పుట్టపర్తిలో ప్రధాన మంత్రి పర్యటించే ప్రదేశాలను క్షేత్రస్థాయిలో సందర్శించి సమీక్షించారు. ప్రధానమంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు ఇతర ప్రముఖులు పాల్గొననున్న నేపథ్యంలో, శ్రీ సత్య సాయి విమానాశ్రయం, లాంజ్‌లు, హిల్ వ్యూ స్టేడియం, సాయి కుల్వంత్ హాలు మొదలైన ప్రదేశాల్లో చేయాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. అదేవిధంగా ఎన్.టి. చౌదరి లేఅవుట్‌లో ఏర్పాటు చేస్తున్న హెలిపాడ్ స్థలం పనులను కలెక్టర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. విమానాశ్రయం నుంచి ఆశ్రమం వరకు ప్రధానమంత్రి పర్యటన మార్గం, భగవాన్ శ్రీ సత్య సాయి మహా సమాధి దర్శనం, స్టేడియంలో జరిగే కార్యక్రమాలు వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విఐపీలు, వాహనాల పార్కింగ్, ట్రస్ట్‌కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు, ప్రజా నియంత్రణ తదితర అంశాలపై కూడా అధికారులతో సమన్వయంగా చర్చించారు. అన్ని శాఖలు సమష్టిగా సమన్వయంతో ప్రణాళికబద్ధంగా ఏర్పాట్లను పూర్తి చేసి ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సువర్ణ, వివిఎస్ శర్మ, మహేష్, ఆనందకుమార్, ఆర్టీవో కరుణసాగర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ క్రాంతి, పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహ, తహసీల్దార్ కళ్యాణ్, రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు, ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణకు ఘన స్వాగతం



**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర స్థాయి శ్రీ భక్త కనసదాస 538వ జయంతోత్సవాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణ అనంతపురం విచ్చేశారు. శనివారం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ వెల్ఫేర్ శాఖ ఎక్స్ అఫిషియో సెక్రటరీ ఎస్.సత్యనారాయణను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందజేసి ఘన స్వాగతం పలికారు.

ఎస్.సత్యనారాయణకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఆనంద్

# ఘనంగా భక్త కనకదాసు జయంతి హాజరైన రాష్ట్ర మంత్రి


కనకదాసు విగ్రహానికి నివాళులు అర్పించిన మంత్రి సవిత

**సోమందేపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త**

రాష్ట్ర పండుగగా కురుబ కుల ఆరాధ్యదైవం శ్రీ భక్త కనకదాసు 538 వ జయంతి ఘనంగా జరిగింది ఈసందర్భంగా పెనుకొండ పట్టణంలో కురుబ కులస్తులు కూటమి నాయకులతో కలసి ర్యాలీగా వెళ్లి కనకదాసు విగ్రహానికి నివాళులు అర్పించిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖల మంత్రి సవితమ్మ ఆమె మాట్లాడుతూ రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి నిర్వహణకు శాశ్వత జీవో విడుదల సందర్భంగా కురబల హామీ నెరవేర్చిన సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కురుబ కులస్తులు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కళ్యాణదుర్గంలో మంత్రి నారా లోకేష్ 71వ రోజు ప్రజాదర్బార్..

## ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్

**కళ్యాణదుర్గం, నవంబర్ 08 ప్రభాతవార్త:**

కళ్యాణదుర్గం పట్టణంలోని పార్టీ కార్యాలయం వద్ద 71వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. తనను కలిసేందుకు వచ్చిన ప్రతిఒక్కరిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించారు. బతుకుదెరువు కోసం మస్కట్ వెళ్లిన తన సోదరి షేక్ జుబేదా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, సరైన తిండి లేక అనారోగ్యం పాలైన ఆమెను క్షేమంగా స్వదేశానికి రప్పించేలా చర్యలు తీసుకోవాలని గుంతకల్లుకు చెందిన షేక్ షబానా మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల ఉన్నత చదువుల కోసం ఆర్థికసాయం అందించాలని అనంతపురానికి చెందిన మదమంచి ప్రవీణ్ కుమార్ మంత్రి నారా లోకేష్ కలసి కోరారు. కాంట్రాక్టు లెక్చరర్లను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్ట్ లెక్చరర్స్ జేఏసీ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా ఉప్పరపల్లిలో తాను ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కొనుగోలుచేశానని, అయితే రామకృష్ణారెడ్డి, కుమారస్వా మిరెడ్డి అనే వ్యక్తులు దౌర్జన్యపూరితంగా తన స్థలాన్ని ఆక్రమించారని పుట్టపర్తి మండలం గువ్వలకుంటపల్లి గ్రామానికి చెందిన సురేంద్ర రెడ్డి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం మోక్తికాపురంలోని గత 40 ఏళ్లుగా 110 ముస్లీం మైనార్టీ కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. తమ గ్రామానికి చెందిన 4.86 ఎకరాల స్మశాన స్థలాన్ని ముద్దినాయనపల్లికి చెందిన ఈ.అశోక్ ఆక్రమించి తప్పుడు పత్రాలతో ఆన్ లైన్ లో నమోదు చేశారు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిబ్బంది మంత్రి లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

## ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ హామీ ఇవ్వడంపై హర్షం



మంత్రి నారా లోకేష్ కు కృతజ్ఞతలు తెలుపుతున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అనంతపురం నవంబర్ 8 ప్రభాతవార్త**

ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కోసం కృషి చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కళ్యాణదుర్గం లో జరిగిన భక్త కనకదాసు జయంతి ఉత్సవంలో ఆయన మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప తత్వవేత్త, సంఘసంస్కర్త అయిన కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా ప్రాధాన్యత కల్పించారన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్రలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని ఆరోజే హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్త కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇస్తామని చెప్పడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారికి మరిన్ని హామీలు ఇచ్చారన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తీవ్రమైన సమస్యగా మారిన సమయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తో పాటు ఆ సంస్థకు మరింత ప్రోత్సాహం ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం సేవ చేసేవారికి, పేదల పక్షాన నిలబడుతుందని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# మంత్రి సవితమ్మను కలిసిన అడిషనల్ ఎస్పీ గీత సురానా మహావీర్


మంత్రి సవితమ్మకు విశ్వగుచ్ఛం అందజేస్తున్న అడిషనల్ ఎస్పీ

**సోమందేపల్లి నవంబర్ 8 ప్రభాతవార్త**

నియోజకవర్గ టిడిపి క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌలి శాఖల మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన సత్యసాయి జిల్లా నూతన అడిషనల్ ఎస్పీ ( అడ్మినిస్ట్రేషన్ ) గీతా సూరాన మహావీర్ పుష్పగుచ్ఛం, మొక్కను అందజేసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు జిల్లాలో శాంతిభద్రతలపై అన్ని విధాలుగా ప్రజలకు సుఖశాంతులు కలిగే విధంగా భద్రతపై ప్రత్యేక దృష్టితో ముందుకు సాగాలని సూచించారు జిల్లాలో మంచి పేరు తెచ్చుకోవాలని తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..

## స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న స్వచ్ఛంద కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్

**మడకశిర టౌన్ నవంబర్ 8 ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో స్వచ్ఛతను భిన్నంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తీసుకొచ్చారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభిరామ్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తో కలిసి చైర్మన్ పట్టాభిరామ్ మాట్లాడుతూ: స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో నిధులు సమకూర్చి స్వచ్ఛత కార్యక్రమాన్ని చేపడతామన్నారు. నియోజకవర్గంలోని 62 గ్రామపం చాయతీలకు స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నిధులు అత్యధికంగా ఖర్చు చేసి అభివృద్ధికి సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు.మడకశిర మున్సిపల్ డంపింగ్ యార్డ్‌ను అత్యంతసుందరంగా తీర్చిదిద్ది నగర పంచాయ తీని సర్వసుందరంగా తయారు చేస్తామని ఆయన పేర్కొన్నారు. పేదప్రజలు గుట్టప్రాంతంలో ఇల్లు నిర్మించుకున్న వారికి మరుగుదొడ్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామన్నారు.ఇందుకోసం మున్సిపల్ అధికారులు డిపిఆర్‌ఓ సిద్ధం చేశారని వెంటనే సమస్యను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు.నియోజకవర్గానికి ఎన్ని అవసరమైన కమ్యూనిటీ మరుగుదొడ్లు, వ్యక్తిగతమరుగుదొడ్లు అన్నిటినికూడా మంజూరుచేస్తామని ఆయన పేర్కొన్నారు. మడకశిర నగర పంచాయతీకి నాలుగు విద్యుత్ వాహనాలను చెత్త సేకరణకు మంజూరు చేస్తామన్నారు. ఇంటింటికి చెత్త సేకరించేందుకు వాహనాలు సమకూర్చుతామని తెలిపారు.రోడ్డు డివైడర్లలో గ్రీన్ బెల్ట్ ఏర్పాటుచేసి నగరాన్ని అత్యంతసుందరంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ప్రతి గ్రామ పంచాయతీలో చెత్తను సేకరించే ట్రైసైకిళ్లను కొనుగోలు చేసి అందజేస్తామన్నారు.చెత్త ప్రాసెసింగ్ కేంద్రాన్ని మడకశిరలో ఏర్పాటు చేస్తామన్నారు.నియోజకవర్గంలో ఒక మండలానికి స్వచ్ఛరథాన్ని అందిస్తామని పారిశుద్ధం మెరుగ్గా ఉంటే ప్రజల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తనకు అత్యంత ఆప్తుడని దళిత వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో రాక్షస పాలనలో రాజు నేను కలిసి ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నామన్నారు. రాజు మంచి దమ్మున్న నాయకుడని తెలిపారు. నియోజకవర్గంలోని 125గొల్లహట్టి గ్రామాలకు కమ్యూనిటీ భవనాలు ఏర్పాటు చేయాలని యాదవ కులస్తులు పట్టాభిని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్వచ్ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్‌లు భవాని శంకర్. ముంతాజ్. మున్సిపల్ చైర్మన్ నరసింహ రాజు. మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ భక్తర్. కన్వీనర్లు. కౌన్సిలర్లు సుభద్ర నాగేంద్ర. మేఘన రమేష్. ఉమాశంకర్. పార్వతి. విక్రమ్. నాయకులు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీభక్త కనకదాసు చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



భక్త కనకదాసు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, భక్త కనకదాసు చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నేతలు

**శింగనమల, నవంబర్ 8 ప్రభాతవార్త**

శ్రీభక్తకనకదాసు 538జయంతిసందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శ్రీభక్తకనకదాసు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శింగనమల మండల టిడిపి నేతలు జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, టిడిపి సీనియర్ నాయకులు మారుతినాయుడు, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్రమోహన్, పెరవలి సర్పంచు రాజు, కోయగూర పెద్దన్న, డేగలకిరణ్, కాయల రమణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంక్షేమంపై సమీక్ష నిర్వహించిన కార్యదర్శి




సమీక్షకు హాజరైన అధికారులు, వార్డెన్లు తదితరులు
సమీక్ష నిర్వహిస్తున్న కార్యదర్శి సత్యనారాయణ

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 8 ప్రభాతవార్త**

వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ శనివారం అనంతపురంజిల్లాలోని బి.సి.సంక్షేమ శాఖకు సంబంధించిన వివిధ కార్యక్రమాలు, పథకాలు, విద్యార్థులసంక్షేమంపై సమీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బి.సి. వసతి గృహాలు, మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యాలు, భోజనం నాణ్యత, పాఠశాల వాతావరణం, శిక్షణా కార్యక్రమాల అమలువంటి అంశాలను సమగ్రంగా చర్చించారు. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులు రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల్లో పోటీ దృక్పథం పెంపొందించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కార్యదర్శి వసతిగృహాలశుభ్రత, భద్రత, నీటి సరఫరా, ఆహార నాణ్యత, హాజరు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హెడ్‌క్వార్టర్స్‌లో విధిగా నివాసం ఉండి, విద్యార్థులపై నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ఏదైనా సంఘటన జరిగినట్లయితే, దానినివెంటనే పైఅధికారులకు నివేదించి, తక్షణచర్యలుచేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతులసంక్షేమశాఖ అదనపు సంచాలకులు డి.చంద్రశేఖర్‌రాజు, జిల్లావెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారిత అధికారి ఖుష్బూ కొఠారి, సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారులు, వసతి గృహ సంక్షేమ అధికారులు, మహాత్మా జ్యోతి బాపూలే బి.సి. గురుకుల పాఠశాల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగులకు క్రీడా స్ఫూర్తి ముఖ్యం

## ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్..


మాట్లాడుతున్న ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు

**అనంతపురం కలెక్టరేట్ నవంబర్ 8 ప్రభాతవార్త**

అనునిత్యం రెవెన్యూ ఉద్యోగులు తమ శాఖ ద్వారా ప్రజలకు సేవలు అందించడంలో తగిన వత్తిళ్లకు గురవుతుంటారని, అలాంటి వారికి ఈ క్రీడలు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తాయని ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచు ఫెర్రర్ తెలిపారు. శనివారం రెండవ రోజు ఆర్డిటి స్టేడియంలో జరిగిన వివిధ క్రీడలను ఆయన డిఆర్‌ఓ మలోల, రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కార్యదర్శి వెంకట రాజేష్, జిల్లా అధ్యక్షులు దివాకర్ తదితరులతో కలిసి పర్యవేక్షించారు. ఈసందర్భంగా పలుక్రీడలకు టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను ఉత్తేజపరుస్తూ క్రీడల విధివిధానాలనుపాటించి విజయం సాధించాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం లాంటి కరువు జిల్లాలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సహకారాలతో ప్రభుత్వ యంత్రాంగం క్రీడలను సాంస్య కార్యక్రమాలను ఆర్డిటి మైదానంలో జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. ప్రతిక్రీడాకారుడు జాతీయస్థాయి పోటీలను లక్ష్యంగా నిర్దేశించుకొని ఆడాలని రెవెన్యూ ఉద్యోగులకు సూచించారు. ప్రతి రెవెన్యూ ఉద్యోగి క్రీడాకారునికి క్రీడా స్ఫూర్తి ముఖ్యమని దీనివల్లే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చునని పేర్కొన్నారు. ఒకవైపు ఉద్యోగం చేసుకుంటూ మరోవైపు క్రీడల్లోనో రాణించాలని క్రీడల వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసిక దృఢత్వం లభిస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఇలాంటి కార్యక్రమాలు ఆర్డిటి స్టేడియంలో జరుపుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. క్రీడల్లో పాల్గొన్న అన్ని జిల్లాల రెవెన్యూ ఉద్యోగులకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా టేబుల్ టెన్నిస్లో అనంతపురం జిల్లాలో విన్నర్ గా నిలబెట్టిన ఎఫ్ఎస్‌ఓ రామకృష్ణారెడ్డి ని ప్రత్యేకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జునుడు, ఆనంద్, రామ్మోహన్ రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు కార్యదర్శి సోమశేఖర్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సంజీవరెడ్డి హరిప్రసాద్ రెడ్డి సత్యజిల్లా అధ్యక్షులు మధు నాయక్ కార్యదర్శి మైనో ద్దీన్ మీడియా ఇన్చార్జి మునివేలు తదితరులు పాల్గొన్నారు.